

13న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-నెల్లూరు: సుప్రీం కోర్టు వారి ఆదేశాల మేరకు జిల్లాలో మే 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసు కోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. యామిని పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని జిల్లా కోర్టు సమావేశాలయంలోని తన ఛాంబర్ లో ఆమె విలేకర్లతో మాట్లాడారు. మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్, సివిల్, కుటుంబ వివాదాలు మొదలైన అన్ని రకాల కేసులను పరిష్కారం చుకునే అవకాశం ఉందని, క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు రాజీ పడి పరిష్కరించుకుంటే భవిష్యత్తులో విదేశాలకు వెళ్లాలన్నా, ఉద్యోగపరంగా ఎటువంటి ఇబ్బందులు ఉండవని, సివిల్ కేసుల్లో రాజీ పడితే ఇప్పటివరకు కోర్టుకు చెల్లించిన ఫీజులన్నీ తిరిగి పొందవచ్చని ఆమె చెప్పారు.

మాట్లాడుతున్న జిల్లా జడ్జి యామిని

పేదల ఆస్పత్రికి పెద్ద 'రోగం'..!

నెల్లూరు
సర్వజన ప్రభుత్వాస్పత్రిలో పేదల ఆసుపత్రికి పెద్ద రోగమే పట్టుకుంది. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధుల మాటలు కోటలు దాటుతుంటే, ఆచరణ గడపదాటడం లేదు. . నూతనంగా నిర్మించిన ఆస్పత్రిలో నాలుగంతస్తుల్లో లిఫ్ట్ నాలుగు నెలలుగా పనిచేయడం లేదు..రోగులు, వారి సహాయకులు కిందకు పైకి ఎక్కిదిగలేక నానా అవస్థలు పడుతున్నారు. ఆర్థోపెడిక్ విభాగం 4వ అంతస్తులో ఉండడంతో గాయపడ్డవారి పరిస్థితి అత్యంత దయనీయంగాఉంది. లిఫ్ట్ నిర్వాహకులకు బిల్లులు చెల్లించకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తోంది. ప్రయివేటు ఆస్పత్రులకు ధీటుగా నడుపుతామని గొప్పలు చెబుతోన్న అధికారపార్టీ నేతలు, అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. అసుపత్రి అభివృద్ధి కమిటీ పేరుతో హంగమా చేసే అధికారపార్టీ నేతలు ఒక్కరూ కనిపించడం లేదు. ఆస్పత్రిలోని అనేక విభాగాలు నిర్వహణలోపం కారణంగా కోట్లాది రూపాయల విలువైన పరికరాలు మూలనపడ్డాయి. డాక్టర్లు క్వార్టర్స్‌లోనూ లిఫ్టులు పనిచేయడం లేదని తెలుస్తోంది. నెల్లూరు జిజిహెచ్ నిర్వహణ లోపం అక్కడ పనిచేసే డాక్టర్లు, సిబ్బంది, రోగులను నానా అవస్థలు పెడుతోంది.

- ○నాలుగు నెలలుగా పనిచేయని లిఫ్ట్
- ○ప్రభుత్వం నిర్లక్ష్యం
- ○రోగుల ఆర్తనాధాలు
- ○కలెక్టర్ సారూ.. ఒకసారి ఇటు చూడరూ..!

జిజిహెచ్‌లో నాలుగు నెలలుగా నిలిచిపోయిన లిఫ్ట్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు సర్వజన ప్రభుత్వాస్పత్రిలో రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన అనేక విభాగాలకు ఉపయోగించే అత్యంత ఆధునిక పరికరాలు నిర్వహణ లేక మూలపడ్డాయి. జనవరి మొదటి వారం నుంచి సుమారు నాలుగు నెలలుగా లిఫ్ట్ పనిచేయడం లేదు. నెల్లూరు మెడికల్ కాలేజీకి అనుబంధంగా సుమారు రూ.380 కోట్లు ఖర్చుపెట్టి ఆసుపత్రి, మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టారు. నూతన ఆసుపత్రిలో మొత్తం 12 లిస్టులుండగా, అందులో 9 లిఫ్టల వరకు పనిచేయడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రిలో మొత్తం 7 లిస్టులుండగా ఒక్కటి, కాలేజీలో రెండు ఉంటే ఒక్కటి, మెటర్నటీ విభాగంలో మూడు ఉంటే ఒక్కటి మాత్రమే పనిచేస్తుంది. నాలుగు అంతస్తులున్న ఇక్కడ లిఫ్ట్ కీలకమైనది. నాలుగో అంతస్తులో ఆర్థోపిడిక్ విభాగం ఉంది. జిల్లాలో దెబ్బలు తగిలి, ఎముకలు విరిగిన వారిని ఇక్కడే ఉంచుతారు. 2,3 అంతస్తుల్లోనూ కీలకమైన విభాగాలున్నాయి. ప్రతి రోజూ వెయ్యి మంది రోగులు ఒపిగా వస్తున్నారు. మరో వెయ్యి మంది ఇన్ పేషెంట్‌గా ఉన్నారు. 250 మంది డాక్టర్లు, 100 మంది సిబ్బంది, 350 మంది వరకు నర్సులు ఇక్కడ పనిచేస్తున్నారు. ఎంతో ఆధునిక హంగులతో నిర్మాణం చేసిన ఇక్కడ అందరి కదలికలు లిఫ్ట్ ద్వారానే సాగాల్సి ఉంటుంది. ఇక్కడ లిఫ్ట్ కంపెనీకి నిర్వహణ కోసం బిల్లులు పెండింగ్ ఉన్నట్లు తెలుస్తోంది. సుమారు రూ.35 లక్షల వరకు బిల్లులు ఇవ్వాల్సి ఉండడంతో ప్రభుత్వం నుంచి అవి రాకపోవడంతో ఇబ్బందులకు గురిచేసినట్లు తెలుస్తోంది. అప్పుడప్పుడు ఒకటో, రెండో పనిచేసినట్లు తెలిసింది. నాలుగు నెలల నుంచి లిఫ్ట్ పనిచేయక పోవడంతో రోగులు, డాక్టర్లు, సహాయకులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. కింద నుంచి పైకి వెళ్లడానికి మెట్లను ఉపయోగించుకోవాల్సి రావడం, ఆర్థోఫిడ్ రోగులు కిందకు, పైకి వెళ్లలేక ఇక్కడ నుంచి ఇళ్లకు వెళు తున్నట్లు తెలిసింది. బుజబుజ నెల్లూరు, రాపూరు, అల్లూరు, కావలి ప్రాంతానికి చెందిన రోగులు ఇంటికి వెళ్లినట్లు సమాచారం. విధిలేని పరిస్థితుల్లో కొందరు అక్కడే ఉంటున్నారు. ఇంత పెద్ద సమస్య ఉన్నా ఇక్కడ పనిచేసే అధికారులు పట్టించుకోవడం లేదు. ఆసుపత్రి కమిటీ సభ్యులు ఎక్కడున్నారో అర్థం కావడం లేదు. ఉన్నతాధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లలేదు. ఎవరికి చెప్పాలో తెలియక రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి నిధులు ఇవ్వలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉంది. పరిస్థితి ఇలానే ఉంటే ఉన్న రోగులు ఇంటి బాట పడుతారని తెలుస్తోంది. ఉన్నతాధికారుల జోక్యం చేసుకొని ఈ సమస్య పరిష్కరించాలని సిబ్బంది. రోగులు, బంధువులు కోరుతున్నారు.

నిర్వహణ నిర్లక్ష్యం..!

నెల్లూరు సర్వజన ఆసుపత్రి నిర్వహణ నిర్లక్ష్యం తుప్పు పట్టింది. ట్రామా సెంటర్‌లోని సిటి, ఎంఆర్ఐ స్కాన్‌లు ఎప్పుడో మూలనపడ్డాయి. ఆపరేషన్ థియేటర్‌లో అనేక పరికరాలు చెడిపోయినా రిపేర్లకు నోచుకోవడం లేదని తెలుస్తోంది. మత్తు విభాగంలోని ఒక్కో పరికరం రూ.25 లక్షలు ఖర్చుచేసి కొనుగోలు చేశారు. ఇక్కడున్న 8 పరికరాలు మూలపడ్డా ఇప్పటికీ మరమ్మతులకు నోచుకోలేదు. ఆసుపత్రి అభివృద్ధికి కొత్త పరికరాలు కొనుగోలు విషయం అటుంచితే, ఉన్న పరికరాలు మరమ్మతులకు నోచుకోక కోట్ల రూపాయలు విలువైన వైద్యపరికరాలు తప్పుపట్టిపోతున్నాయి. వైద్య అధికారులు స్పందించకుంటే ప్రభుత్వ ఆసుపత్రి పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతుంది. నూతన కలెక్టర్ హరినారాయణ ఆసుప్రతిపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటే ఆసుపత్రి బాగుపడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా బిజెపి పాలన

సిపిఎం

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-నెల్లూరు :రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు విమర్శించారు. శనివారం వేదాయపాళెంలోని సిపిఎం రూరల్ కార్యాలయం మన్సూర్ భవన్ లో విలేక్ర సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 14వ తేదిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించు చుకొని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా సిపిఎం, సిపిఐ కేంద్ర కమిటీలు సంయుక్తంగా ఇచ్చిన పిలుపు మేరకు ప్రచార భేరి కార్యక్రమాన్ని మే 1వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చివేసేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తుందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా వ్యవహ రిస్తూ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తు న్నారు. అందులో భాగంగానే ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలపై దాడులకు తెగబడుతుందన్నారు. ఎన్నికల ప్రచారంలో కేంద్రంలో బిజెపికి అధికారం కట్టబెడితే ప్రజా సంక్షేమం కోసం కృషి చేసి 'అచ్చే దిన్' తీసుకొస్తామంటూ ఆర్బాటంగా హామీలు చేసి అధికారాన్ని చేజిక్కించుకున్న అనంతరం ప్రజలపై విపరీతమైన భారాలు మోపుతుందన్నారు. విద్యుత్తు సంస్కరణల పేరుతో చార్జీలు పెంపుదల చేసి ప్రజలపై భారాలను మోపిందన్నారు. మునిసిపాలిటీ లేని విధంగా చెత్త పన్ను వసూలు ప్రారంభించిందన్నారు. ఈ పన్ను విధానాన్ని ప్రజలు వ్యతిరేకించడంతో ఆస్తి పన్నుతో కలిపి ప్రభుత్వం వసూలు చేస్తుందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచార భేరి విజయవంతం అయిందని, ముగింపు కార్యక్రమంలో భాగంగా మే 1వ తేదిన నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బస్టాండ్ సెంటర్ నుంచి నర్తకి సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం బహిరంగ సభ సిపిఎం, సిపిఐల సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఎ బేబీ, రాష్ట్ర, జిల్లా, స్థాయి నేతలు, సిపిఐ నాయకులు హాజరవుతారన్నారు. సమావేశంలో సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, సిఐటియు రూరల్ కార్యదర్శి, అధ్యక్షులు కిన్నెరకుమార్,కొండా ప్రసాద్, సిఐటియు రూరల్ సహాయ కార్యదర్శి దేవతాటి సంపత్‌కుమార్, శాఖ కార్యదర్శి ఎస్‌కె ఖాలేషా, నాయకులు డి.కృష్ణ ఉన్నారు.

'జగనన్నే మా భవిష్యత్తు'కు విశేష స్పందన : కాకాణి

ప్రజాశక్తి-నెల్లూరు :"జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన కనిపించిందని, ఈ కార్యక్రమంలో 1కోటీ 45 లక్షల కుటుంబాలను నాయకులు వాలంటీర్లు కలిసి వారితో మమేకమయ్యారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోర్ధన్‌రెడ్డి రెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాల యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఈ పథకాలతో లబ్ధిపొందిన ప్రతి కుటుంబం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్టికర్‌ను తమ ఇళ్లకు అంటించు కుంటున్నారన్నారు. శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ చక్రవర్తి , మేరిగ మురళీధర్ , పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ , డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ , వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి కాకాణి

జెఇఇలో నారాయణకు 2వ ర్యాంకు
భారీగా ఆల్‌ఇండియా ర్యాంకులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నారాయణ విద్యార్థులు ఐఐటి,-జెఇఇ మెయిన్స్ 2023లో సత్తా చాటారు. శనివారం విడులైన ఫలితాల్లో నెల్లూరు నగరంలోని బ్రహ్మదేవి విదార్థులు జాతీయ స్థాయిలో ఐదు ర్యాంకులు సాధించారు. నెల్లూరు నారాయణ ఐఐటి అకాడమీ జనరల్ కేటగిరిలో పి.లోహిత్ ఆదిత్య సాయి (ఎపిఎల్ నెం230310112476) రెండో ర్యాంక్ సాధించారు. జాతీయ ఐఐటి ఒబిసి కేటగిరిలో మొదటి ర్యాంక్ సాధించారు. ఆర్. మేఘన (ఎపిఎల్ నెం బ230310174215) 128 వ ర్యాంక్, జి.ప్రణీత్ సాయి (ఎపిఎల్ నెం 230310125175) 245వ ర్యాంక్, కె.అర్జున్ (ఎపిఎల్ 230310085108) 739వ ర్యాంక్, పి.మృదుల్ కృష్ణారెడ్డి (ఎపిఎల్ నెం 230310108294) 759వ ర్యాంక్, సాధించారు. ఇతర కేటగిరిలో పి. అభిషేక్ ప్రీతమ్ 288, పి.రోహిత్ కృష్ణ 380, వి.అశ్రిత్ రెడ్డి 437, ఎస్.భవన్ 611, పి.కృష్ణవేణి 758, ఆర్.ప్రణవ్ సాయి 832, ఎం.విఘ్నేశ్వర్ 876, ర్యాంకులు సాధించారు. నారాయణ విద్యా సంస్థలు అన్ని కేటగిరిల్లో వెయ్యి లోపు 29మంది, 5 వేల లోపు 67 మంది, పది వేల లోపు 112 మంది, ఇరవైవేల లోపు 236 మంది, 30 వేల లోపు 425 మంది విద్యార్థులు సాధించినట్లు నారాయణ జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. నారాయణ ఐఐటిలో ఘనవిజయం సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులకు, నారాయణసంస్థ అభినందనలు తెలిపింది.


పి.రోహిత్ కృష్ణ

ఎం కృష్ణారెడ్డి


మేఘన

అర్జున్

ప్రణీత్

1న భారీ బహిరంగ సభ : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ సిపిఎం, సిపిఐ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ప్రారంభించిన 'ప్రచార భేరీ' ముగింపు సందర్భంగా మేడే రోజు నగరంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఈ మేరకు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం సాయంత్రం 3గ ంటలకు ఏబిఎం కాంపౌండ్ నుంచి భారీ ప్రదర్శన అనంతరం నర్తకి సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ బేబి, సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య, రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొని ప్రసంగి స్తారన్నారు.జయప్రదం చేయాలన్నారు.

వికలాంగులకు ఆహారం పంపిణీ

కందుకూరు :ఎంఎల్‌సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ జన్మదినాన్ని పురస్కరించుకుని, నెల్లూరు పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు పోకూరి రాంబాబు ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. కందుకూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. స్వర్ణ స్వయంకషి మానసిక వికలాంగుల పాఠశాలలో దివ్యాంగుల మధ్య కేకు కట్ చేసి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మానసిక వికలాంగులకు ఆహారం పంపిణీ చేశారు. చుండూరి శ్రీకాంత్, తోకల ధనుష్ ఉన్నారు.

ఇంటింటా వైసిపి ప్రచారం

ఉలవపాడు :మండలంలోని ఉలవపాడు సచివాలయం -3 పరిధిలోశ్రీ శ్రీ అంబేద్కర్ నగర్‌లో బస్త్రభుఎబ మానుగుంట మహీధర్ రెడ్డి సూచనతో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం శనివారం జరిగింది. మండల జెసిఎస్ కన్వీనర్ వెలిచెర్ల ధనకోటి, సచివాలయం కన్వీనర్ దాసరి రాము, పార్టీ సీనియర్ నాయకులు దార్ల కోటేశ్వరావు, గహసారధులు ఎర్రజొన్న మాధవరావు, గేర ఇమాన్యుల్, అల్లరి వాసు, కసుకుర్తి సుమలత ఉన్నారు.

తోపుడు బండ్లు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు :పట్టణంలోని చిరు వ్యాపారులకు మంచియాల తులసిరామ్, ఎస్‌కె గౌస్ బాషా, , ఎస్‌కె బడే సాహెబ్, దివి ప్రసాద్ తదితరు పేదలకు ఇంటూరి రాజేష్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ తోపుడు బండ్లు శనివారం పంపిణి చేశారు.నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

'శ్రీచైతన్య'లో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి -కందుకూరు :కోటారెడ్డి నగర్‌లోని చైతన్య ప్రైమరీ స్కూల్లో విద్యార్థి పట్టభద్రుల ఉత్సవాలు శనివారం నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదో తదరగతి విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ బహుకరించారు ప్రిన్సిపల్ బి.సురేష్ మాట్లాడారు. ఆర్ఐ అనిల్ కుమార్, కోఆర్డినేటర్ శ్రీనివాసులు, డీన్ జి బ్రహ్మయ్య, ఎఓ సురేష్ నాయిడు, ప్రైమరీ ఇంచార్జ్ సాయి శ్రీ మేడం, ప్రీప్రైమరీ ఇంచార్జ్ రిజ్వానా మేడం ఉన్నారు.

డిఎస్‌పికి సన్మానం

ప్రజాశక్తి -కందుకూరు :బదిలీపై రాజమండ్రి వెళ్తున్న కందుకూరు డిఎస్పి కండే శ్రీనివాసులును శనివారం నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ కలిసి శాలువాతో సన్మానించారు. కండే శ్రీనివాసులు సేవలను రాజేష్ కొనియాడారు.

సచివాలయ భవనం ప్రారంభం

వెంకటాచలం : మండలంలోని, ఈదగాలిలో శనివారం రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ నూతన భవనాన్ని, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా నూతన భవనాన్ని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈదగాలి గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఆయా శాఖల అధికారులు ఉప ఎంపీపీ కోదండరామిరెడ్డి, మాజీ జెడ్పిటిసి మందల వెంకట శేషయ్య, మాజీ అధ్యక్షుడు వేమారెడ్డి శ్యాం కుమార్ రెడ్డి ఎంపిటీసీ రఘునందన్ రెడ్డి ఉన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం క్షయ రోగులకు పౌష్టికాహారాన్ని, నిత్యావసర సరుకులను వైద్యాధికారి డాక్టర్ రమేష్ అందజేశారు. సిహెచ్ఓ శ్రీనివాసులు,కె.కుమారి,జి.అరుణ,శ్రీమన్నానాయణ,పవన్ పాల్గొన్నారు.

బిజెపి పాలనలో దేశం తిరోగమనం

కొనసాగుతున్న సిపిఎం. సిపిఐ ప్రచార భేరి

ప్రజాశక్తి -కందుకూరు

బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం అన్ని రంగాలలో వెనుకంజ వేస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు విమర్శించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో బహిరంగ సభ జరిగింది.సభలో మోహన్ రావు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత శతకోటేశ్వర్ల పెరిగిందన్నారు. ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టి విదేశాలకు పారిపోయారన్నారు. భారతదేశం ఎలిగిపోవటం లేదని.. కార్పొరేట్లు ఎలిగిపోతున్నారని విమర్శించారు. నల్లధనాన్ని వెలికి తీయడానికే పెద్ద నోట్లు రద్దు చేసినట్లు చెప్పిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాటలు ఆచరణకు నోచుకోలేదన్నారు..ఎఐటియుసి జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య మాట్లాడుతూ బిజెపి పాలనలోని ప్రజా వ్యతిరేక విధానాలను పెద్దఎత్తును సిపిఎం, సిపిఐ ప్రచారం చేశాయన్నారు. విశాఖ ఉక్కును ప్రయివేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున ఉద్యమం సాగుతుందన్నారు. వ్యవసాయానికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను రైతులు తిప్పికొట్టిన విధానాన్ని వివరించారు. సిపిఎం నాయకురాలు ఎస్.కె మున్వర్ సుల్తానా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య, సిపిఎం కందుకూరు పట్టణ కార్యదర్శి ఎస్ ఎ గౌస్, సిపిఐ కందుకూరు కార్యదర్శి బి సురేష్ బాబు, సిఐటియు నాయకులు ఎస్కే సల్మా, ఐద్వా నాయకురాలు ఎస్కే మల్లికా, సిపిఎం పట్టణ కమిటీ నాయకులు టి వెంకట్రావు ఉన్నారు.

తోటపల్లిగూడూరు : కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తోందని సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి. ప్రసాద్, ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా విమర్శించారు. మేడేను పురస్కరించుకుని నెల్లూరులో జరిగే ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని నరుకూరు సెంటర్లో శనివారం సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. టీవివి ప్రసాద్, మారుబోయిన రాజా మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరణ చేసే కుట్రకు బిజెపి ప్రయత్ని స్తుందని విమర్శించారు. సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, సిఐటియు నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాసిన పరుశురామయ్య, ,శివ, కనకయ్య, శీను, భాష, భవనిర్మాణ కార్మిక సంఘం అన్నం పుట్టయ్య, ,అన్నం పరశురామయ్య, రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు పాకం పోలమ్మ, తులసమ్మ, జయమ్మ, రైల్వే గూడ్స్ షెడ్ ముఠావర్కర్స్ పాల్గొన్నారు.

కందుకూరులో మాట్లాడుతున్న సిపిఎం నేత ఎం మోహన్‌రావు

తోటపల్లి గూడూరు మండలంలో..

వెంకటాచలం :మోడీని ఇంటికి సాగనంపి దేశాన్ని కాపాడాలని సిపిఎం నిర్వహించిన ప్రచార భేరి శనివారంతో ముగిసింది. వెంకటాచలం గ్రామంలో ప్రకరపత్రాలు పంపిణీ చేస్తూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు మాట్లాడారు. మండల కన్వీనర్ ఒడురు వెంకట కష్ణయ్య ముంగర చెంచురామయ్య పొట్టే పాలెం సుధాకర్ తుమ్మతాటి వెంకయ్య పాల్గొన్నారు.

వెంకటాచలంలో..

సమస్యలను పరిష్కరించండి : మానుగుంట

లింగసముద్రం :రెవెన్యూ సమస్యల ను త్వరితగతిన పరిష్కరించాలని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి చెప్పారు. శనివారం ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాల యంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయన మట్లాడుతూ గ్రామల్లో ఉండే రెవిన్యూ సమస్యను వెంటనే పరిష్కరిచేల్లా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ సధాకర్‌రావుకు చెప్పారు. వైసిపి మడంల కన్వీనర్ పి తిరుపతిరెడ్డి,జెసిఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్టారెడ్డి, ఎంపిడిఒ శేషుబాబు, ఎస్ఐ ఆవులు వెంకటేశ్వర్లు ఉన్నారు.

మైక్రో ఫైనాన్స్ ఉచ్చులో పడొద్దు : ఎపిఎం

లింగసముద్రం : పొదుపు మహిళలు మైక్రో ఫైనాన్స్ ఉచ్చులో పడొద్దని, వారు అధిక వడ్డీకి అప్పులు ఇచ్చి జలగల్లా పీల్చుతున్నారని ఎపిఎం సింహాద్రిరావు చెప్పారు. శనివారం లింగస ముద్రంలోని వెలుగు కార్యాలయంలో మైక్రో ఫైనాన్స్ సంస్థలను నిషేధించాలనే విషయమై పొదుపు గ్రామ సంఘాల అధ్యక్షురాలు సమావేశం జరిగింది. ఇన్‌చార్జీ ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాసులు,సిసిలు నారాయ ణమ్మ, జయంతి,మాధవ, మాధవరావు పాల్గొన్నారు.

జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో
'విశ్వసాయి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్ : జెఈఈ మెయిన్స్ 2023 ఏప్రిల్ ఫలితాలలో విశ్వసాయి విజయదుంధుభి మ్రోగించింది. శనివారం ప్రకటించిన ఫలితాల్లో విశ్వ సాయి జూనియర్ కళాశాల కి చెందిన విద్యార్థులు 72 మందికి పైగా జాతీయ స్థాయి ర్యాంకులు సాధించారు. వీరు జెఇఇ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారని ఆ కళాశాల చైర్మన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ తెలిపారు. స్థానిక మాగుంట లేఔట్ లోని విశ్వసాయి కళాశాలలో ఏర్పాటు చేసిన అభినంద సభలో ఆయన మాట్లాడారు. ర్యాంకులు సాధించినవారిలో టి యువదీప్ (హాల్ టికెట్ నెంబర్ 230310 719398) 1097 ర్యాంకు, కె దివ్యశ్రీ 230 310772 494 జాతీయ స్థాయిలో 1198 ర్యాంకులు సాధించారని తెలిపారు. 2303 10117603, 98.99 పర్సంటేజ్, బివి జస్వంత్ రెడ్డి హాల్ టికెట్ నెంబ 230310296770 పర్సంటేజ్ సాధించారన్నారు. 19 మంది 90 పర్సంటేజ్ కంటే ఎక్కువ పర్సంటేజ్ సాధించారన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, అధ్యాపకులను కళాశాల వైస్ చైర్మన్ కష్ణమోహన్ అభినందించారు. విశ్వసాయి కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

విశ్వసాయిలో...

'కృష్ణ చైతన్య ' జయకేతనం

జెఈఈ మెయిన్స్ ఫలితాలలో కష్ణ చైతన్య ఐఐటి ప్రోగ్రామ్, కృష్ణ చైతన్య ఆకాష్ టై అప్ ప్రోగ్రామ్ ఐన్‌స్టీన్ క్యాంపస్ విద్యార్థులు విద్యార్థులు విజయదుందుభి మోగించారు. సిహెచ్ అశోక్ రెడ్డి జాతీయస్థాయిలో 99.40 పర్సంటైల్ ను సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ఎం వెంకట సుశాంత్, వై సాయి శ్రీపాద లకు 99.07 పర్సంటైల్ సాధించి రెండో స్థానంలో నిలిచారు. వెంకట శ్రీకష్ణ 98.85 పర్సంటైల్‌ను,, రితిక ప్రసన్న జాతీయ స్థాయిలో 98.36 పర్సంటైల్ సాధించారు. 95 పర్సంటైల్ కు పైన 10 మందికి 90 పర్సంటైల్ కు పైగా పర్సంటైల్ కు పైగా 16 మంది విద్యార్థులు సాధించారు. 80 పర్సంటైల్ కుపైన 26 మంది విద్యార్థులు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కష్ణ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ ఆర్ వి కష్ణారెడ్డి, పి చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు. కృష్ణ చైతన్య కళాశాలలు ఆకాష్ న్యూఢిల్లీ వారితో కలిసి ఐఐటి జెఈఈ , నీట్ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాములను విద్యార్థులకు అందిస్తున్నామని డైరెక్టర్లు తెలిపారు. కళాశాల డైరెక్టర్ రానా ప్రమోద్ రెడ్డి జూనియర్ కళాశాల డీన్ సురేష్‌బాబు అకాడమిక్ డీన్ రాంగోపాల్ రెడ్డి అడ్మిన్ డీన్ రమేష్ ఉన్నారు.

కృష్ణచైతన్యలో..

వెంకయ్యనాయుడికి సన్మానం

వెంకటాచలం : స్వర్ణ భారత్ ట్రస్ట్ లో భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ని శనివారం మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. స్వర్ణ భారత్ ట్రస్ట్ కి విచ్చేసిన మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వెంకయ్య నాయుడు కి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం పలు విషయాలపై కాసేపు ముచ్చటించారు. వెంకటాచలంలోని స్వర్ణ భారత ట్రస్ట్‌లో శనివారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి శాఖవరపు వేణుగోపాల్ ఆధ్వర్యంలో పిఎంపిలు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుని కలిశారు. 60 ఏళ్ల పిఎంపి సావనీర్‌ను ఆయన చేత ఆవిష్కరించారు. దేవరకొండ శ్రీనివాసులు, దూడల సుధాకర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

వెంకటాచలం :ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై శనివారం విఎస్‌యు రిజిస్ట్రార్ కి వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా జగనన్న విద్యా దీవెన సమస్యను పరిష్కరించాలని కోరారు. ఆ సంఘం జిల్లా ఇంఛార్జి సురేష్, కార్యవర్గ సభ్యులు మొబీనా,త్రినాథ్ ఉన్నారు.

ప్రతిభా పురస్కారాలు అందజేత

పొదలకూరు తాటిపర్తికి చెందిన తాటిపర్తి రాఘవయ్య, నరసమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు తాటిపర్తి రాఘవేంద్ర, తాటిపర్తి రంగయ్య గ్రామంలోని ప్రభుత్వ ఎస్‌షి పాఠశాలలో శనివారం విద్యార్థులకు 5వ ప్రతిభా పురస్కారాలు అందజేశారు. 1వ తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికి పురస్కార బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు దాతలను సన్మానించారు. తాటిపర్తి ఉప సర్పంచ్ పి లచ్చా రెడ్డి, ఎంపిటీసి సెగ్మెంట్-2 టి చెంచమ్మ, పొదలకూరు ఎంఈఓ మధుసూధన, ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాసులు, కాంప్లెక్స్ హెచ్‌ఎం ఎస్ నాగ మోహన్ రెడ్డి, పాఠశాల కమిటీ ఛైర్మన్ డి ఏడుకొండలు ఉన్నారు.

శ్రీనివాసులు గౌడ్ కుటుంబానికి పరామర్శ

పొదలకూరు :గౌడ కులస్తుల సంక్షేమమే జై గౌడ ఉద్యమం లక్ష్యమని ఆ శాఖ జిల్లా అధ్యక్షులు మన్నెం సుబ్రమణ్యం గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని మరిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పర్వతాల శ్రీనివాసులు గౌడ్ కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. గౌడ ఉద్యమం జిల్లా ఉపాధ్యక్షులు ఏపూరు వెంకటేశ్వర్లు గౌడ్, ఆ శాఖ సర్వేపల్లి నియోజకవర్గం అధ్యక్షులు ఉప్పల పరమేష్ గౌడ్, రావుల ముత్యం గౌడ్, వెంపులూరు మోహన్ గౌడ్, వెంపులూరు శ్రీనివాసులు గౌడ్, రామకష్ణ గౌడ్ పాల్గొన్నారు.

మస్టర్ పాయింట్లలో కమిషనర్ తనిఖీ

నెల్లూరు :క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే గహ వ్యర్థాలను అందించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే జరిమానాలు విధిస్తామని కమిషనర్ వికాస్ మర్మత్ హెచ్చరించారు. స్థానిక 3, 4 డివిజనులు మైపాడు గేట్, జాఫర్ సాహబ్ కాలువ ప్రాంతాల్లోని సచివాలయాల్లో శానిటేషన్ మస్టర్ పాయింట్లను కమిషనర్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో ఇన్స్పెక్షన్ రిజిస్టర్ తో పాటు స్పందన రిజిస్టర్ ను సరిగా మైంటైన్ చేయాలని సూచించారు. వసూలు చేసిన పన్నులను సకాలంలో డిపాజిట్ చేయాలన్నారు. నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, సూపర్వైజర్లు, శానిటేషన్ విభాగం సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతులు ప్రదానం

లింగసముద్రం : అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందిస్తున్నట్లు ఎంపిడిఓ శేషబాబు చెప్పారు. శనివారం యర్రారెడ్డి పాలెం గ్రామ సర్పంచ్ డబ్బుగొట్టు మల్లిఖార్జునతో కలిసి గ్రామంలోని పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని చెప్పారు. యర్రారెడ్డిపాలెం, ఉట్లవారిపాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యాసంవత్సరంలో ఒకటి నుంచి ఐదు తరగతుల్లో బాగా చదివిన విద్యార్థులకు సర్పంచ్ డబ్బుగొట్ట మల్లిశార్జున రెండు పాఠశాలకు చేరో ఐదు వేలు నగదు బహుమతులను అందజేశారు. ఉట్లవారి పాలెం పాఠశాలలో సర్పంచ్ మల్లిఖార్జునను పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు టి.క్రిష్ణమాచారి,బాబు,స్కూల్ కమిటీ చైర్మన్ గోగుల మాధవ,మట్లే కృష్ణయ్య,వెన్నపూస కొండారెడ్డి, ఉపాధ్యాయులు మాధవరావు ఉన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం కింద కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరపున సేకరించిన విరాళాల్లో నిరుపేదలైన పదిమంది క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార నిత్యావసర సరుకులను డాక్టర్ సీమతపస్సు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సీమ తపస్సు మాట్లాడుతూ ప్రధానమంత్రి టీవీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఈ ప్రచార కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా భావించి ఉదార స్వభావం కలిగిన దాతలు అందరికీ కర్తవ్యమని అన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ సీమాతబస్సు, సిహెచ్ఒ సులోచన, హెచ్ఇఒ కృష్ణారెడ్డి, సూపర్‌వైజర్ రమా, ఇలియాస్, పిహెచ్ఎన్ ఎఫ్ఎస్ మేరీ, తదితరులు పాల్గొన్నారు.

74మంది విద్యార్థులు గైర్హాజరు

ప్రజాశక్తి-ఉదయగిరి : నవోదయ ఉమ్మడి ప్రవేశ పరీక్షలకు 74మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. శనివారం స్థానిక ఎఆర్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నవోదయ ఉమ్మడి ప్రవేశ పరీక్షలను మండల రెవెన్యూ అధికారి సానా శ్రీనివాసులు రెడ్డి, మండల అభివృద్ధి అధికారి పి.ఐజాక్ ప్రవీణ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్‌వలీ పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ నవోదయ ఉమ్మడి ప్రవేశ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రశాంతంగా జరుగుతుందని విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 240 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 166 మంది విద్యార్థులు హాజరైనట్లు, 74 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలియజేశారు.

పేరెంట్స్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పుల్లయ్య అధ్యక్షతన తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ మల్లికార్జున కమిటీ మెంబర్ తిరుపతమ్మ సమావేశంలో సంక్షేమ అధికారితో తోట చంద్రశేఖర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులను వేసవి కాలంలో ఇళ్ల దగ్గర జాగ్రత్తగా చూసుకోవాలని తెలియజేశారు. గ్రంథాలయాలకు పంపాలని సూచించారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ మల్లికార్జున మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు అభివృద్ధికి కృషి చేసే ఉపాధ్యాయులను మనం విధిగా గౌరవించాలని ఉపాధ్యాయులు విద్యార్థులు అభివృద్ధికి నిరంతరం చేస్తేనే ఉంటారన్నారు. మండలంలో పిఎం శ్రీ ఎంపికైన పాఠశాల మనదేనని పుల్లయ్య అన్నారు.

'ఆర్ఎస్ఆర్'లో ఘనంగా వార్షికోత్సవం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 15వ వార్షికోత్సవం వేడుకలను శనివారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వార్షికోత్సవానికి చీఫ్ గెస్టులుగా ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఒంగోలు వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎం అంజిరెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మానాథ్, కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారని తెలిపారు. గెస్ట్ ఆఫ్ హానర్సుగా టెక్ మహేంద్ర హెచ్ ఆర్ మేనేజర్ విశాలాక్షి, మైండ్ ట్రీ సీనియర్ మేనేజర్ బాలాజీ, వర్చుస హెచ్ఆర్ మేనేజర్ అభిషేక్ పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వార్షిక అకాడమిక్ రిపోర్టులు ప్రజెంట్ చేయగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే రాజారెడ్డి అధ్యక్షులుగా వ్యవహరించాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఏవో ఆర్వి రమణారెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

ఖాజా మొహిద్దీన్‌కు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉర్దూ డిఐగా పదోన్నతి పొందిన ఖాజా మొహిద్దీన్‌కు ఉర్దూ ఉపాధ్యాయులు మున్నా, కరీంఖాన్ సన్మానం చేశారు. శనివారం నెల్లూరులోని ఉర్దూ డిఐ కార్యాలయంలో ఉదయగిరి ఉర్దూ ఉపాధ్యాయులు ఆయనకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఉర్దూ డిఐగా పదోన్నతి పొందిన ఖాజామొహిద్దీన్ పదోన్నతులు పొందడం సంతోషదాయక మన్నారు. ఆయన అందించిన సేవలు ఈ పదోన్నతలకు దోహదపడ్డాయని ప్రతిఒక్కరి నిస్వార్థ సేవలే ఇలాంటి పదోన్నతులు దోహదపడతాయని అందుకు నిదర్శనం ఈ పదోన్నతలు అని వారు తెలిపారు. అనంతరం శాలవాలు పూలమాలతో ఆయనను ఘనంగా నిర్వహించారు.

బ్యాంక్ రుణాలపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆత్మకూరు బ్రాంచ్ పరిధిలోని మేనేజర్ సిహెచ్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం మండలంలోని నువ్వురుపాడు గ్రామంలోని సచివాలయంలో పిఎంజెజెబివై, పిఎంఎస్‌బివై ఇన్సూరెన్స్ పథకాల గురించి గ్రామ సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్యాంకు అందిస్తున్న రుణాల గురించి డిపాజిట్లు సాధారణ సభ్యులకు 7.50శాతం, సీనియర్ సిటిజన్స్‌కు 8శాతం, సూపర్ సీనియర్ సిటిజన్‌కు 8.50శాతం వడ్డీ ఇస్తున్నామని తెలిపారు. ఇతర బ్యాంకుల కన్నా డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేటు ఇస్తున్నామన్నారు. తమ బ్యాంకులో హౌస్ మార్టిగేజీ లోన్లు వ్యాపారానికి ఎస్ఎంఇ లోన్స్ బంగారు ఆభరణాలపై 7.90శాతం రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. ద్విచక్ర వాహనాలకు కారు రుణాలు స్వయం సహాయ సంఘాలకు రుణ అందజేస్తున్నామని తెలిపారు. బ్యాంకు మేనేజర్ సిహెచ్ శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ జనార్దన్ రెడ్డి, వెంకటేశ్వర్లు సొసైటీ సిఇఒ పద్మనాభ రెడ్డి, డిఆర్‌డిఎ విఒఎ పాల్గొన్నారు.

'శ్రీ చైతన్య'లో వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని నార్త్ మోపూరు శ్రీ రామలింగేశ్వర స్వామి శివాలయ ప్రాంగణంలో శనివారం శ్రీ చైతన్య విద్యాసంస్థల 20వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శివకుమార్ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామని తెలియజేశారు. సమాజానికి ఆదర్శవంతంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. ఇటీవల జూనియర్, సీనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగా విద్యార్థులను అభినందించి ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. డైరెక్టర్ ఖాజా రహమతుల్లా, తదితరులు ఉన్నారు.

టిడిపి యాప్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి తెలుగుదేశం యాప్ ప్రజల్లోకి తీసుకువెళ్లే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ జెడిపి చైర్మన్ చెంచలబాబు యాదవ్, మాజీ ఎంఎల్ఎ విజయరామిరెడ్డి తెలిపారు. కలిగిరి పార్టీ కార్యాలయంలో శనివారం ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీ ట్రైనింగ్ కార్యక్రమం 8 మండలాల కన్వీనర్లు, కార్యదర్శులతో నిర్వహించారు. కార్యక్రమం ద్వారా యాప్‌ను నాయకులు కార్యకర్తలు డౌన్లోడ్ చేసుకుని ఓటర్ వెరిఫికేషన్, డోర్ టు డోర్ హౌసింగ్ మాపింగ్ పై శిక్షణ, టిడిపిని టెలిగ్రామ్ వాడకం ద్వారా పార్టీ కార్యకర్తలు నాయకుల సమన్వయంతో పనిచేయడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బి.వెంకటకృష్ణారెడ్డి, కార్యదర్శి కాకు.మహేష్, దంతులూరి వెంకటేశ్వర్లు, మండల మహిళా నాయకురాలు గొట్టిపాటి మనోరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కంటి అద్దాలు అందజేత

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తిమ్మారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం కంటి పరీక్షలు నిర్వహించి, కళ్ల అద్దాలను అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా శుభపరిణామమని తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 24 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు ఇవ్వడం, అలాగే నేత్రదానం పై ప్రతిజ్ఞ చేపట్టి ఉపాధ్యాయులు పి.మనోహరాను నియమించినట్లు తెలిపారు. ఉపాధ్యాయుడు ప్రతినిధులు వారిని పర్యవేక్షణ చేయడం అభినందనీయమన్నారు.

చలివేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి-ఉదయగిరి : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పాదాచార్యకు, అధికారులకు వేసవి తాపాన్ని తీర్చేందుకు శనివారం తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో కార్యాలయానికి వచ్చే ప్రజలు పాదాచార్యుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సంపత్, మండల సర్వేయర్ రవికుమార్ తదితరులున్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కొండ బిట్రగుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల అశోక్ రామారి వెంకయ్య యాదవ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఆలయ ఇఒ రాధాకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. భక్తులకు మజ్జిగ నీరును అందజేశారు. కార్యక్రమంలో భక్తులు స్థానికులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : తహశీల్దార్ ఆఫీసులో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుబ్రమణ్యం మాట్లాడుతూ ఈ ఏడాది వేసవి ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రతి ఏడు కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ఎంతో ఆనందకరమన్నారు. కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బిజెపిని ఓడిద్దాం.. దేశాన్ని కాపాడుకుందాం..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రధాని మోడీని గద్దె దింపి దేశాన్ని కాపాడుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కనుకూరుపల్లి గ్రామంలో ప్రచారభేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంటా లక్ష్మీపతి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేయడం అత్యంత దారుణమన్నారు. ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై పారాల మోపడం తగదని విమర్శించారు. రాజ్యాంగానికి మూల స్తంభాలైన ప్రజాస్వామ్యం లౌకికతత్వం సామాజిక న్యాయం లాంటి గొప్ప విలువలను కలరాస్తున్నారని విమర్శించారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల గురించి ప్రజలకు వివరించారు. పెంచలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

మతోన్మాద బిజెపిని సాగనంపుదాం..

ప్రజాశక్తి-ఉదయగిరి : మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని సాగనప్పేందుకు ప్రతిఒక్కరూ సిద్ధం కావాలని సిపిఎం మండల కార్యదర్శి పర్వీన్‌బాషా పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మసీద్ కాంప్లెక్స్‌లో ప్రజా వ్యతిరేక విధానాలు నిరంకుశ విధానాలను అనుసరిస్తున్న ప్రధాని మోడీని ఇంటికి సాగనంపాలని ప్రతి ఒక్కరూ ఒక్కటి కావాలన్నారు. ప్రభుత్వానికి ఆదాయాన్ని తెస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పచెబుతూ జిఎస్‌టి భారాన్ని మోపి ప్రజలను దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో సిపిఎం సిఐటియు రైతు సంఘ నాయకులు కాకు వెంకటయ్య పందిళ్ళ వెంకటేశ్వర్లు దుకాణ యాజమానులు కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : మోడీ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు నిరసనగా మండలంలోని రాజువారిచింతలపాలెం, కొత్తపల్లి, రుద్రకోట, గౌరవరంలో ప్రచారభేరి యాత్రను సిపిఎం నాయకులు నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి, వ్యకాసం మండల అధ్యక్షులు వేముల సీతారామయ్య, డివైఎఫ్ఐ నాయకులు మేఘనాథ్, మార్కండేయులు, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, సన్యాసిదాసు, దేవరపల్లి లక్ష్మీకాంతమ్మ, మధు, పుల్లయ్య తదితరులున్నారు.

బొట్టా జయమ్మ రెండో వర్ధంతి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

జయమ్మ చిత్రపటం వద్ద జోహార్లర్పిస్తున్న నాయకులు

ఐద్వా నాయకురాలు బొట్టా జయమ్మ 2వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముత్యాల గుర్నాధం మాట్లాడుతూ జయమ్మ 30 సంవత్సరాలుగా సిపిఎంలో, మహిళా సంఘంలో పనిచేస్తూ న్నారన్నారు. ఆమె నిరంతరం కోవూరు డివిజన్ పరిధిలోని మండలాల్లో మహిళలకు ఏ సమస్యలొచ్చినా తాను ముందుండి వారి సమస్య పరిష్కారం చేసేదన్నారు. సుందరయ్య కాలనీలో పేదలకి ఇళ్ల స్థలాలు ఇప్పించెందుకు ఆమె కషి చేశారు. మహిళా సంఘాన్ని ఏర్పాటు చేసి, శాఖను ఏర్పాటు చేయడమే ఆమెకు నిజమైన నివాళులు అర్పించడం అన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున, సిపిఎం నగర కార్యదర్శి పోతం శెట్టి శ్రీనివాసులు, నాయకులు షేక్ జానీబాషా, ఆరి మాల్యాద్రి, బాబు, ఖాదర్ బాషా, కోటయ్య, శ్రీనివాసులు, అంకయ్య, కృష్ణయ్య, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

యూజర్ ఛార్జీలలో సడలింపు ఇవ్వాలి

ప్రజాశక్తి-కావలి : రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో వసూలు చేస్తున్న యూజర్ ఛార్జీలను న్యాయవాదులకు, న్యాయవాద గుమస్తాలకు సడలింపు ఇవ్వాలని ప్రముఖ న్యాయవాది, సామాజిక కార్యకర్త ఇస్కల సాయిప్రసాద్ ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో కోర్టు ఫీ, నోటరీ స్టాంపులపై రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో యూజర్ ఛార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా జూనియర్ న్యాయవాదులు, న్యాయవాద గుమాస్తాలకు వచ్చే ఆరకొర బత్యాలతో తమ జీవనం సాగిస్తున్నారన్నారు. అసలే ఇటీవల కాలంలో కరోనా సమయంలో కోర్టులు సక్రమంగా నడవక తమ వృత్తినే నమ్ముకొని భారంతో జీవితం సాగిస్తున్న న్యాయవాద గుమాస్తాలకు ఈ యూజర్ ఛార్జీల వసూలు ఎంతగానో భారం అవుతుందన్నారు. కావున తక్షణమే రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో వసూలు చేస్తున్న యూజర్ ఛార్జీలు నిలిపి వేసి, ప్రభుత్వం న్యాయవాద గుమాస్తాలకు అండగా నిలిచి, వారిని ఆదుకోవాలని సామాజిక కార్యకర్త, న్యాయ వాది ఐ.సాయిప్రసాద్ తన ప్రకటనలో తెలిపారు.

పలుచోట్ల ఎపిఎంఐ డైరెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలో పలుగ్రామాల్లో శనివారం ఎపిఎంఐ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు పర్యటించారు. మర్రిపాడు, పల్లవోలు గ్రామాల్లో రైతులు ఎపిఎంఐ సంస్థ ద్వారా కొనుగోలు చేసి తమ పంట పొలాల్లో అమర్చుకున్న సుధాకర్ డ్రిప్ పరికరాలను ఆయన తనిఖీ చేశారు. ఆయన రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. 2022-23 సంవత్సరానికి 2900 హెక్టార్లు లక్ష్యం కాగా జిల్లాలో ఇప్పటివరకు 3436.67 హెక్టార్లకు రైతులకు బిందు తుంపర్ల పరికరాలు అందించినట్లు తెలియజేశారు. ఎంఐఇ బాలాజీ, ఫీల్డ్ అసిస్టెంట్ ఉపేంద్ర పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కొడవలూరు : ఉపాధి కూలీలు వడ దెబ్బకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కొడవలూరు పిహెచ్‌సి వైద్యాధికారి బాలచంద్రబాబు సూచించారు. వేసవిలో తీసుకోవల్సిన జాగ్రత్తలపై ఉపాధి కూలీలకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వేసవిలో వడ దెబ్బ భారిన పడకుండా ఎక్కువగా నీళ్ల తాగడం తోపాటు వైద్య సిబ్బంది ఇచ్చే ఓఆర్ఎస్ ప్యాకెట్లను సూచించారు. ఉదయం 11 గంటల తరువాత ఎండ తీవ్రంగా ఉంటున్నందున ఆ సమయానికి పని ముగించుకొనేలా చూసుకోవాలని వైద్యాధికారి బాలచంద్రబాబు చెప్పారు. కార్యక్రమంలో ఎఎన్ఎం విఠలమ్మ పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-అనంతసాగరం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపిపి పెయ్యల సంపూర్ణమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి రాపూరు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పిఎం కిసాన్, రైతు భరోసా నగదు రాని రైతులు ఈకెవైసి చేయించుకుంటే త్వరలో విడుదల కానున్న 14వ విడత నగదు జమవుతుందని వ్యవసాయ అధికారి అన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిఎం జగన్‌కే ప్రజల మద్దతు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా జగనన్నే మా భవిష్యత్తు జగనన్నే మా నమ్మకం అనే కార్యక్రమాలతో ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ పథకాల గురించి వివరించి చేపట్టిన సర్వేలో 90శాతం ప్రజల మద్దతు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని పట్టణ కన్వీనర్ అల్లారెడ్డి ఆనందరెడ్డి, జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య అన్నారు. శనివారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి నేటితో ముగిస్తున్న సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణ వైసిపి పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదేనని అన్నారు. కులమతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడం ఎంతో గర్వకారణమని తెలిపారు. రాష్ట్రంలో 1.45 కోటి కుటుంబాలను జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో కలిసినట్లు, అదేక్రమంలో ప్రభుత్వంపై వారి అభిప్రాయాన్ని తెలియజేసి ఫోన్ కార్యక్రమం ద్వారా 1.10 కోట్ల మంది స్పందించారని తెలిపారు. సచివాలయ కన్వీనర్లు గృహసారథులు పార్టీ ముఖ్యులు ఏడు లక్షల మందితో నిర్వహించిన ఈ కార్యక్రమం దిగ్విజయంగా సాగిందన్నారు. స్థానిక ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు ఎంతవరకు అందాయా.. లేదా.. మీ సమస్యలేమిటి అని తెలుసుకొని వారి సమస్యలు వీలైన అంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలలో ఇంతవరకు ఏ పార్టీ కూడా చేయలేదని, భవిష్యత్తులో ఏ పార్టీ కూడా చేయలేని ఒక గొప్ప కార్యక్రమమని, ఈ సర్వే ద్వారా రాబోయే ఎన్నికలలో కూడా జగనన్న అఖండ విజయాన్ని సాధించడం తథ్యమని జగనన్న గెలుపును ఆపడం ఎవ్వరి తరం కాదని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోపారం వెంకట రమణమ్మ, సిండికేట్ ఫార్మర్స్ సొసైటీ చైర్మన్.నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్.షేక్ సర్దార్, పార్టీ నాయకులు కొండా వెంకటేశ్వర్లు, జమీర్, అబ్దుల్లా, జమ్ము, మహబూబ్ బాషా, పూసల వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోనే సమావేశాలు నిర్వహించాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల అంగన్‌వాడీ ప్రాజెక్టు సమావేశాలను మండల కేంద్రంలోనే నిర్వహించాలని సిఐటియు మండల కమిటీ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ భాషా, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు నాగమణి, సునీత మాట్లాడుతూ మండలానికి అంగన్‌వాడీ ప్రాజెక్టు రావడం చాలా సంతోషమని, అంగన్‌వాడీ ప్రాజెక్టు మీటింగ్, సెక్టార్ మీటింగ్‌లకు ఆత్మకూరులో నిర్వహించడం బాధాకరమన్నారు. దీనివల్ల అనేకమంది అంగన్‌వాడీ కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. తక్షణమే మండల కేంద్రంలో ప్రాజెక్టు ఆఫీసును ప్రారంభించి అంగన్‌వాడీ సమావేశాలు నిర్వహించాలని కోరారు. అంగన్‌వాడీ ప్రాజెక్టు విషయంలో గందర గోళం ఏర్పడిందని స్పష్టంగా అంగన్‌వాడీలకు తెలపాలన్నారు. అధికారులు చొరవ చూపి ప్రాజెక్టు సమస్యను పరిష్కరించాలన్నారు.

వేర్వేరు చోట్ల రోడ్డు ప్రమాదాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై వేర్వేరు చోట్ల రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలు శనివారం చోటుచేసుకున్నాయి. మండల కేంద్రానికి సమీపంలో ఆగి ఉన్న బొగ్గు లారీని నెల్లూరు నుండి కర్ణాటక వెళ్తున్న అయిల్ (వంటనూనె)ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో అయిల్ ట్యాంకర్‌కు రంధ్రం పడడంతో తెలుసుకున్న ప్రజలు తండోపతండాలుగా బిందెలు, వాటర్ క్యాన్లతో వంట నూనెను ఇళ్లకు తెచ్చుకున్నారు. ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న డ్రైవర్, హెల్పర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. అలాగే గంగుంటమలుపు వద్ద ఆగి ఉన్న లారీని ఒక లారీ ఢీ కొట్టగా ఆ లారీని మరో లారీ ఢీకొన్నది. ఈ ప్రమాదంలో లారీ ముందు భాగం దెబ్బతినగా డ్రైవర్లు సురక్షితంగా బయట పడ్డారు. స్వల్ప గాయాలైన హెల్పర్‌ను స్థానిక ఎస్ఐ విశ్వనాథరెడ్డి హాస్పిటల్‌కు తరలించారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు

ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన పంటలతో పాటు అధిక దిగులు సాధించవచ్చని ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ నవ్య తెలిపారు. మండలంలోని బ్రాహ్మణపల్లిలో ఆమె ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ద్రవ జీవామృతంతో సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది పైరు ఏపుగా పెరుగుతుందన్నారు. చీడ పీడలను తట్టుకొని వేరు శాతం అభివృద్ధి చెందుతుందన్నారు. రైతులు అధిక దిగుబడుల కోసం ఎరువులు క్రిమిసంహారక మందులు విపరీతంగా ఉపయోగించడంతో నేల కలుషితం దిగుబడులు తగ్గిపోతాయని పేర్కొన్నారు. క్రిమిసంహారక మందులు వాడిన ఆహారం తినే వారికి కలిగే అనారోగ్య సమస్యలపై వివరించారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల భూసారం పెరగడంతో పాటు దిగుబడులుకూడా పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఎల్టు కుమారి, ఎల్ వన్ కిషోర్, రైతులు పాల్గొన్నారు.

బేస్‌మెంట్లు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కొడవలూరు

పక్కా గహాలు మంజూరై బేస్ మెంట్లు వేయని వారు వెంటనే వేసుకోవాలని ఎంపిడిఒ పి. సుబ్రమణ్యం సూచించారు. కొడవలూరు సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ వచ్చే నెల 5వ తేదీ లోగా బేస్ మెంట్లు వేయకపోతే మంజూరైన గహాలను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. లబ్ధిదారులు నిర్మాణాలకు ముందుకొస్తే పొదుపు ద్వారా రూ.35 వేలు రుణం ఇప్పించడంతోపాటు ముందుగానే సిమెంట్, కమ్మి ఇవ్వడం జరుగు తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులంతా బేస్మెంట్లు వేసుకొనేలా వలంటీర్లు. పంచాయతీ కార్యదర్శిలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు కషి చేయాలని సూచించారు. సమావేశంలో హౌసింగ్ ఏఈ పి.సురేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి జి.రాధాకష్ణ, సచివాలయ సిబ్బంది. వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశపరీక్ష

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జవహర్ నవోదయ ఎంట్రన్స్ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా నిర్వహించినట్లు ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్ తోట శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో మొత్తం 182 మంది విద్యార్థులకు గానూ 38 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. 144 మంది పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు నిర్వహించామన్నారు.

నేడు ఏకలవ్య గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి- కొడవలూరు

మండలంలోని చంద్రశేఖరపురం ఏకలవ్య ఆదర్శ గిరిజన గురుకుల పాఠశాలలో 6,7,8,9 తరగతుల్లో చేరికకు చంద్రశేఖరపురంలోని అదే.. గురుకులంలోనే ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్. టి.విష్ణుప్రియ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట దాకా చంద్రశేఖరపురంలోని ఏకలవ్య ఆదర్శ గిరిజన గురుకుల పాఠశాలలోనే జరుగుతుందన్నారు. విద్యార్థుల హాల్ టిక్కెట్లపై మండలం పేరు కొడవలూరు అని పేర్కొన్నందున కొడవలూరులోని గిరిజన బాలుర గురుకులంగా పొరబడుతున్నారని ఫిర్యాదులొస్తున్నాయన్నారు. కావున దరఖాస్తుదారులంతా ప్రవేశ పరీక్ష చంద్రశేఖరపురంలోని గురుకులంలోనే జరుగుతుందని గుర్తించుకోవాలని సూచించారు.

'కాకర్ల' ట్రస్ట్ సేవలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

సంజీవనీ ఆరోగ్య రథంతో 200కుపైగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఈసీజీ పరీక్షలు వైద్య సిబ్బంది డాక్టర్, నర్స్, ల్యాబ్ టెక్నిషియన్ వాలంటీర్లతో ట్రస్టు సేవలు అందిస్తున్నట్లు నిర్వాహకులు, టిడిపి నాయకులు కాకర్ల సురేష్ తెలిపారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని వరికుంటపాడు మండలంలోని తోటలచెరువుపల్లెకు సంజీవని ఆరోగ్య రథంతో ఉచితంగా వైద్య పరీక్షలు చేపట్టి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్నదాతలకు ఉపకరణాలు, వైద్య శిబిరాలు, యువతకు క్రీడా పోటీల నిర్వహణ, ఉచిత నైపుణ్య శిక్షణ కోర్సులు, మహిళలకు సంక్రాంతి రంగవల్లులు, నిరుపేదలకు జీవనోపాధికి ఉచితంగా తోపుడు బండ్లు పంపిణీ చేశామన్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఈసీజీ పరీక్షలతో పాటు నెబ్యులైజర్, ఆక్సిజన్ సిలిండర్ సదుపాయాలు అన్ని రకాల వైద్య సిబ్బందితో ఈ రథంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. ఈ సందర్భంగా ఎంతో ఖర్చుతో కూడుకున్న వైద్య సేవలు పేద ప్రజలకు ఉచితంగా అందివ్వడం సంతోషదాయకమని తోటల చెరువుపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం తోటల చెరువుపల్లి గ్రామంలో వెలసి ఉన్న ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధికి ఒక లక్ష రూపాయలను ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ ఆలయ ధర్మకర్తలకు అందజేశారు. కార్యక్రమంలో నూలా వెంకటేశ్వర్లు, నూలా మాల్యాద్రి, కోలా నాగేశ్వరరావు, పగడాల మణి, సుంకే నరసింహులు, సుంకే మాలకొండయ్య, పగడాల హాజరత్తయ్య, పట్టి రవి, తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా 'కాకర్ల' ట్రస్ట్ సేవలు

ప్రజాశక్తి-ఉదయగిరి

సరుకులు అందజేస్తున్న దృశ్యం

మెట్టప్రాంత ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా ప్రారంభమైన కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వైద్య సేవలు ఉదయగిరి మండలంలోని గండిపాలెం నుండి విస్తృతస్థాయిలో ప్రజలకు వైద్యం అందించారు. శనివారం మొదటిగా గండిపాలెం ప్రాథమిక వైద్యశాల పరిధిలో టీబీ వ్యాధితో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు ప్రాథమిక వైద్యశాల డాక్టర్ శివ కల్పనా రెడ్డి చేతుల మీదుగా పౌష్టిక ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవలను ముఖ్యంగా సంజీవని ఆరోగ్య రథం సేవలు పేదల పాలిట వరమన్నారు. టీబీ వ్యాధిగ్రస్తులు నెలకు సరిపడా శక్తనించే పౌష్టిక ఆహారాన్ని అందించడం సంతోషదాయకమన్నారు. కార్పొరేట్ వైద్యశాలల దీటుగా రక్త పరీక్షలు నిర్వహించడం ఈసీజీ పరీక్షలు పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మన్నూర్ వెంకటేశ్వర్లు, వైద్యశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జెఇఇ మెయిన్స్‌లో నారాయణ విద్యార్థికి 36వ ర్యాంక్

ప్రజాశక్తి-కావలి

శనివారం విడుదలైన జె.ఈ.ఈ. మెయిన్స్ ఫలితాలలో కావలి నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థి సి.హెచ్. వెంకట కార్తీక్ సాయి మస్తాన్ పి డబ్ల్యూ డి కేటగిరిలో జాతీయ స్థాయిలో 36వ ర్యాంక్ సాధించాడని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగిరెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రకటించిన ఐ.పి.ఇ. ఫలితాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ఫలితాలలో తమ కళాశాలకు చెందిన రాజవెంకట సుహాసిని 465/470 అత్యధిక మార్కులు సాధించి కళాశాల కీర్తి బావుటా ఎగురవేసిందని తెలిపారు. అదే విధంగా సీనియర్ ఇంటర్ ఫలితాలలో అలహరి విష్ణుప్రియ 987/1000మార్కులు సాధించి అగ్ర స్థానంలో నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. సుమారు 20శాతంమంది విద్యార్థులు జె.ఈ.ఈ. మెయిన్స్‌కు అర్హత సాధించారని వివరించారు. ఇంతటి ఘన విజయాలను సాధించిపెట్టిన విద్యార్థులను కళాశాల డీన్ మహేష్, ఎ.జి.ఎం. పద్మారెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు శనివారం ఘనంగా అభినందించారు.

జర్నలిస్టుపై దాడిని ఖండించండి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలో జరుగుతోన్న అక్రమ అన్యాయాలపై వాస్తవాలు రాసినందుకు జర్నలిస్టుపై దాడి చేయడం సరికాదని సిపిఎం నాయకులు మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలో అవినీతిపై కలం చేపట్టిన వ్యక్తులపై దాడి చేయడం సరికాదన్నారు. జర్నలిస్టులు అంటే నీతి నిజాయతీగా అవినీతిని ప్రజలకు తెలిపేందుకే ఉండాలని వారిపైన దాడులు చేయడం సరికాదన్నారు. దాడి చేసిన వారిపై తగిన చర్యలు చేపట్టాలని కోరారు. అందుకు మద్దతుగా బుచ్చిరెడ్డిపాలెం సెంటర్లోని ర్యాలీ నిర్వహించి జర్నలిస్టులకు మద్దతుగా నిలిచారు. కార్యక్రమంలో అఖిలపక్షం జిల్లా మండల నాయకులు, జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా మెంబర్స్, రిపోర్టర్లు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో ఆధిపత్య పోరు

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్లు తమ ఆధిపత్య ప్రదర్శనకే సరిపోయింది. కార్పొరేషన్‌లో పాలకవర్గం ఏర్పడిన తర్వాత నామమాత్రంగా సమావేశాలు నిర్వహించారు. కార్పొరేషన్‌లో రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అనుచర కార్పొరేటర్లకు, రూరల్ నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త, నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి వర్గానికి చెందిన కార్పొరేటర్లు, మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఎంఎల్ఎ అనిల్ కుమార్ యాదవ్ వర్గానికి చెందిన కార్పొరేటర్లు ప్రజా సమస్యలను విస్మరించి, తమ పంతాన్ని నెగ్గించుకునేందుకు మాత్రమే దృష్టిని కేంద్రీకరించారు. ఈ కార్పొరేటర్ల ఆధిపత్య పోరులో రూరల్ నియోజకవర్గం ఎంఎల్ఎ కోటరెడ్డి శ్రీధర్ రెడ్డి వర్గీయులైన మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ బలైపోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ సమావేశం కార్పొరేటర్లు ఎవరికి వారు తమ పంతాన్ని నెగ్గించుకునేందుకు తాపత్రయ పడ్డారే తప్ప ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి కేంద్రీకరించలేకపోయారని ప్రజలు వాపోతున్నారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ సభ్యుల మధ్య రాజీ కుదర్చలేక, సర్ది చెప్పలేక తీవ్ర అసహనానికి గురయ్యారు. ఎట్టకేలకు రెండు అంశాలపై అభ్యంతరం తెలియజేసి వాయిదా వాయిదా వేయించడంలో కీలక భూమిక పోషించారు. ఇరిగేషన్ శాఖలో వైసిపి నేతలు కోట్ల రూపాయలు కొల్లకొడుతున్నారని, వివరాలు అడిగితే ఇరిగేషన్ అధికారులు ఇవ్వడానికి ముందుకు రావడంలేదంటూ టిడిపి నాయకులు నగరంలోని ఇరిగేషన్ శాఖ కార్యాలయం ఎదుట ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మినిబైపాస్ రోడ్డు ప్రాంతంలోని టిడిపి జిల్లా కార్యాలయం నుంచి టిడిపి శ్రేణులు భారీ స్థాయిలో నిరసన ప్రదర్శనగా ఇరిగేషన్ శాఖ కార్యాలయం వద్దకు చేరకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు అడిగిన పూర్తి వివరాలు కేవలం పది రోజుల్లోగా అందజేయాలని డిమాండ్ చేశారు.కనుపూరు కాలువ పనులు చేయకుండానే ప్రజాధనం రూ.30 కోట్లు దుర్వినియోగం అయిందని తాము ఆరోపిస్తే అధికార పార్టీ నాయకులు కాదు కాదు 43 కోట్లు దుర్వినియోగం అయ్యాయని చెప్పడం ఆశ్చర్యానికి గురిచేస్తుందంటూ ఇరిగేషన్ శాఖ అధికారులను ప్రశ్నించారు.

వీక్షణం

నగరంలో నూతనంగా కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వికాస్ మర్మత్ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ సిబ్బందికి చెమటలు పట్టిస్తున్నారు. అదే విధంగా నగరాన్ని పారిశుద్ధ్య రహితంగా చేసేందుకు కృషి చేస్తున్నారు. నగరంలో వనంతోపు సెంటర్‌లో ఎస్‌బిఐ ఎటిఎం దగ్ధం కావడం పలు విమర్శలకు దారితీస్తోంది.